తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
28-04-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 87
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## పార్క్ లో చెట్లు తొలగింపు... జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమా?





5

- బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీలో ఘటనపై అధికారులపై విమర్శలు
- వృక్షాల తొలగింపుతో పార్క్ రూపురేఖలు మార్పు
- రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదు
- అనుమతులు లేకుండానే చర్యలపై ఆరోపణలు

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం



- సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి
- పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు
- స్పీకర్, మండలి ఛైర్మన్ తో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**
అసెంబ్లీ ప్రాంగణం పార్లమెంట్ తరహాలో ఉండేలా అవసరమైన మార్పులు చేపట్టాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో

మిగతా 3వ పేజీలో..

## బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు 3

## మహిళలు, పిల్లల భద్రతకు స్పందన బృందాలు

సీఎం రేవంత్ రెడ్డి
తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రారంభం
24 గంటలు పనిచేసే తక్షణ రక్షణ వ్యవస్థ
డ్రగ్స్ నియంత్రణ, సమాజ భాగస్వామ్యంపై దృష్టి

3





## ప్రతీ కుటుంబ వివరాల నమోదు తప్పనిసరి

- జనగణనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 27 :**
జనగణన(సెన్సస్ 2027)లో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ఉప ముఖ్య ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క

మిగతా 3వ పేజీలో..



2

## మాంసం వండలేదా అన్నందుకు..

- ఆవేశంతో భర్తపై కొడవలి విసిరిన భార్య
- మెడకు తగిలి మృతి చెందిన శివాజీ





# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

2

ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది

బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు

బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే రణరంగం సృష్టించేవారు

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బీఆర్ఎస్ 2

## అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన 2

## తెలంగాణకు ఇంధన సెగ!

- రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత
- పల్లెల్లో డీజిల్ లేక నిలిచిన వరి కోతలు
- పట్టణాల్లో 70 శాతం బంకుల్లో నో స్టాక్
- డబ్బు కట్టినా రాని చమురు కంపెనీల ట్యాంకర్లు
- పుకార్ల భయంతో పెట్రోల్ కోసం భారీ క్యూలు
- మూడు రెట్లు పెరిగిన ఇంధన సగటు విక్రయాలు
- డీజిల్ కోసం రైతుల గంటల తరబడి నిరీక్షణ
- పంట కోతల సమయంలో తప్పని తిప్పలు

2





## ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా

2



# అర్హత ఉంటే ఇందిరమ్మ ఇల్లు

- పథకం వేగవంతం కోసం కలెక్టర్లకు మరిన్ని అధికారాలు
- ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నా మంజూరు
- ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులు
- సాదాబైనామాలపై ఆర్డీవోలదే తుది నిర్ణయం
- ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలుకు అధికార వికేంద్రీకరణ చేసి జిల్లా కలెక్టర్లకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా హౌసింగ్ అధికారులతో ప్రతి వారం సమీక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని,

మిగతా 3వ పేజీలో..

## వ్యవసాయ యాంత్రీకరణకు అధిక ప్రాధాన్యం

- 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'లో మంత్రి తుమ్మల

3





## పోలీస్ శాఖకు శివధర్ రెడ్డి విశిష్ట సేవలు

- ఖచ్చితమైన నిర్ణయాలు, సౌమ్య స్వభావం ఆయన ప్రత్యేకత
- మావోయిస్టుల అణచివేతలో కీలక పాత్ర
- శాంతిభద్రతల డీజీపీ మహేష్ ఎం భగవత్
- శివధర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు

3

## ఆఫ్టర్ కేర్ పిల్లలకు ప్రభుత్వం అండ

- ధ్రువపత్రాలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ
- రికార్డుస్థాయిలో 1050మందికి ధ్రువ పత్రాల మంజూరు
- మంత్రి సీతక్క హామీ

3







## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

- రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు

2



## మెదక్ జిల్లాలో ట్రావెల్ బస్సు దగ్ధం

- ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు

3

# త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బీఆర్ఎస్

- **14 ఏళ్ల పోరాటంలో తెలంగాను ఐక్యం చేసిన జెండా**
- **ఆవిర్భావ వేడుకల్లో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

దశాబ్దాలుగా అన్యాయనికి గుర్రై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆరఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆరఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చన్నారు. కేసీఆర25 ఏండ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తిపట్టారని గుర్తు చేశారు.14 ఏండ్ల తన పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ కలను సాకారం చేశారన్నాను. అడుగడుగునా పోరాటాలు చేస్తూ దిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆరఎస్ అని కేటీఆర్ అన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్.. రాష్టాన్ని అగ్రభాగాన నిలబెట్టారన్నారు. బీఆరఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, భాజపా పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి.. మళ్లీ బీఆరఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని వెల్లడించారు. రాష్టాన్ని కాపాడుకునేందుకు పార్టీ పునరంకితం అవుతుందని అన్నారు. సాధించిన తెలంగాణ కోసం అధికారం అప్పగిస్తే పదేండ్ల కాలంలో బాధ్యతగా పని చేసి అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కానీ, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఆరాచక పాలన మొదలైందన్నారు. కాంగ్రెస పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆరఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా బీఆరఎస్ పార్టీ సమర్ధవంతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు స్వీయ రాజకీయ అస్తిత్వం ఉండాలని ప్రొ.జయశంకర్ అనేవారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసేదాకా దండుగా కదం తొక్కుదామని పిలుపునిచ్చారు. కేసీఆర్ దిశానిర్దేశర కోసం గులాబీ దండు ఎదురుచూస్తోందన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలకు, జర్నలిస్టులకు,కవులు, కళాకారులు, ఉద్యోగులు సమస్త ప్రజానికానికి వినమ్ర ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి



**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆరఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్ధం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆరఎస్ ఎంపీలు లోకసభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆరఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆరఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్టాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆరఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

# అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన

- **తెలంగాణ కలను సాకారం చేసిన బిఆరఎస్**
- **పార్టీ ఆవిర్భావం సందర్భంగా కెటిఆర్, హరీష్‌ల ట్వీట్లు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెట్టింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆరఎస్ రాజకీయ పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆరఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవంగా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగమించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ వి□డియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆరఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శిస్తూ, కేసీఆర్ నాయకత్వ ప్రాముఖ్యాన్ని హరీశ్‌రావు వివరించారు. నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసిన ధిక్కార వేదిక బీఆరఎస్ అని, ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అడుగంటిందని, అరాచకం తాండవిస్తోందని ఆరోపించారు. ప్రజల గుండెల్లో ఇప్పుడు 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతోందని తెలిపారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు దగ్గరలోనే ఉందని, గులాబీ జెండా సగర్వంగా మళ్లీ ఎగురుతుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

- **ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా**
- **హాజరైన సీఎం రేవంత్ తదిరులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్ధవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.





# మాంసం వండలేదా అన్నందుకు..

- **ఆవేశంతో భర్తపై కొడవలి విసిరిన భార్య**
- **మెడకు తగిలి మృతి చెందిన శివాజీ**
- **క్షణికావేశం బలిగొన్న నిండు ప్రాణం**
- **కామారెడ్డి జిల్లాలో జరిగిన దారుణ ఘటన**
- **జైలుకు తల్లి, అనాథలైన ఇద్దరు పిల్లలు**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్ (ఏప్రిల్ 27):**

మాంసం వండలేదా అన్నందుకు ఓ భార్య ఆవేశంతో భర్తపైకి కొడవలి విసిరింది.వేటు గట్టిగా పడటంతో భర్త అక్కడికక్కడే మరణించాడు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంఘటనలో క్షణికావేశం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. కామారెడ్డి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోసంగికాలనీకి చెందిన కోదండం శివాజీ(28), లక్ష్మికి 2017లో వివాహమైంది. వీరికి ఐదేళ్లు, రెండేళ్లలోపు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మి ఇళ్లలో పనికి వెళ్తుండగా.. శివాజీ పాత సామాన్ల వ్యాపారం చేసేవారు. శనివారం రాత్రి ఇంటికి చేరుకున్న శివాజీ మాంసాహారం ఎందుకు వండలేదని భార్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి పెద్దగా అరుచుకున్నారు. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి సముదాయించడంతో కాసేపు ఊరుకున్నారు. మళ్లీ తనను తిట్టడంతో కోపోద్రిక్తురాలైన లక్ష్మి అక్కడే ఉన్న కొడవలిని శివాజీపైకి బలంగా విసిరారు. అది అతని మెడ భాగంలోని నరానికి తగిలి తీవ్ర రక్తస్రావమై 15 నిమిషాల వ్యవధిలోనే చనిపోయారు.

**భర్త చనిపోయాక పశ్చాత్తాపం!**

క్షణికావేశంలో తన భర్తను చంపుకొన్నానని ఇద్దరిమధ్య జరిగిన గొడవలో చేతికి దొరికిన కొడవలి విసరాను తప్ప కావాలని తాను చంపలేదని భార్య లక్ష్మి కన్నీటి పర్యంతమయ్యారు. కానీ నేరం తెలిసి చేసిన తెలియక చేసిన నేరమే అవుతుంది కదా!

**తలిదండ్రుల గొడవ పిల్లల్లకు శాపం!**

కష్టం చేసుకొని జీవించే కుటుంబంలో ఒకరి మరణం అది భార్య చేతిలో భర్త కావడంతో ఇప్పుడు వాళ్ల పిల్లలు కష్టాల పాలయ్యారు. తండ్రిని చంపిన నేరానికి తల్లిని జైలుకు పంపడంతో అ చిన్నారుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల జరుగుతున్న చాలా సంఘటనల్లో మరణాలు కేవలం క్షణిక ఆవేశాలే కావడం బాధాకరం.

# తెలంగాణకు 'ఇంధన' సెగ!

- **రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత**
- **పల్లెల్లో డీజిల్ లేక నిలిచిన వరి కోతలు**
- **పట్టణాల్లో 70 శాతం బంకుల్లో నో స్టాక్**
- **డబ్బు కట్టినా రాని చమురు కంపెనీల ట్యాంకర్లు**
- **పుకార్ల భయంతో పెట్రోల్ కోసం భారీ క్యూలు**
- **మూడు రెట్లు పెరిగిన ఇంధన సగటు విక్రయాలు**
- **డీజిల్ కోసం రైతుల గంటల తరబడి నిరీక్షణ**
- **పంట కోతల సమయంలో తప్పని తిప్పలు**
- **పెట్రో కంపెనీల తీరే బంకుల మూతకు కారణమంటున్న డీలర్స్ అసోసియేషన్**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్, ఏప్రిల్ 27**



పల్లెలో డీజిల్ లేక వరికోత ఆగుతోంది పట్నంలో డీజల్ ,పెట్రోల్ రెండు దొరకక ప్రజలకు నానా ఇక్కట్లు పడుతున్నారు. ఇది గత రెండు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య . ఇప్పుడు అటు పల్లెలైన ఇటు పట్టణాలైన ప్రధాన నిత్యావసరం ఇందనమే అయ్యింది . ఇందుకు కారణం మూతపడుతున్న బంకులు ఇంధనం దొరకదన్న పుకార్లు.సరిగ్గా నెల రోజుల క్రితం జంట నగరాలకే పరిమితమైన సమస్య ఇప్పుడు రాష్ట్రం మొత్తం వ్యాపించింది . గత రెండు రోజులుగా జంట నగరాల్లో 50 శాతంకు పైగా పెట్రోల్ బంకులు స్టాక్ లేక మూతపడ్డాయి.దింతో ఎక్కడ బంకులో పెట్రోల్, డీజీల్ దొరుకుతుందని సమాచారం దొరికితే అక్కడికే ప్రజలు వెళ్లాల్సి వస్తోంది. తద్వారా గంటలకొద్దీ లైన్లో నిలబడే పరిస్థితి.ఒక్కోసారి తనవంతు వచ్చేవరకు స్టాక్ ఉంటుందో ఉండదో తెలియని పరిస్థితి నెలకొంది.

**క్యూ కడుతున్న జనం**

ఒక్కోసారి పుకార్లు సైతం భయం పుట్టిస్తాయనడానికి పెట్రోల్ డీసెల్ దొరకదనే భయమే నిదర్శనం . దింతో తమ వాహనంతో పాటు బాటిల్స్‌ల్లో నిల్వలు చేసుకుంటున్నారు. దీనివల్ల సాధారణం కంటే రెండున్నర నుంచి మూడింతలు అమ్మకాలు పెరిగాయ్.ఆదివారం వరకే 50 శాతం బంకుల్లో నో స్టాక్ బోర్డ్లు కనపడగా మంగళవారం రాత్రి వరకు అది 70 శాతం కు పెరిగింది. దింతో ఇంధన కొరత తప్పదన్న భయం జనంలో పెరిగింది.

**ఒక్క హైదరాబాద్ లోనే..**

హైదరాబాద్ మహానగరంలో 1200లకు పైగా పెట్రోల్ బంకులు ఉండగా, రోజూ సుమారు 15నుంచి 16 లక్షల లీటర్ల పెట్రోల్, 18 లక్షల లీటర్ల డీజిల్ విక్రయాలు జరుగుతాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలపై గ్యాస్, పెట్రోల్ వనరుల కోసం ఆధారపడ్డ దేశాలు అతలకుతలమవుతున్నాయి. యుద్ధం నేపథ్యంలో పెట్రోల్ , గ్యాస్ సరిపడేంత రావడం లేదనే ఒక ప్రచారం ఉండగా, పెట్రోల్, గ్యాస్‌కు ఏలాంటి ఇబ్బంది లేదని ప్రభుత్వ వర్గాలు తెలియజేయడం గమనార్హం. అయితే డిమాండ్‌కు తగ్గట్టు పెట్రోల్, డీజిల్‌ను ఆయిల్ కంపెనీలు సరఫరా చేయడం లేదని బంకుల నిర్వాహకుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగానే స్టాక్ సరఫరాలో అనధికారిక కోతలు విధిస్తున్నాయని చెప్పారు. అధికారికంగా ఎలాంటి ఆదేశాలు లేకపోయినా సరఫరాలో అంతర్గత కోతలు పెడుతున్నట్టుగా చెప్తున్నారు. ఇందుకోసం పలురకాల షరతులు విధిస్తున్నారని చెప్తున్నారు. మొన్నటివరకు స్టాక్ కావాలంటే అడ్వాన్స్ పేమెంట్ చేయాలని ఆదేశించారని, ఆ తర్వాత స్టాక్ కావాలంటే ఒకరోజు ముందే పేమెంట్ చేయాలన్నారని, తాజాగా తామే ఆన్‌లైన్ మానిటరింగ్ చేసి.. సరఫరా చేస్తామని ఆయిల్ కంపెనీలు చెప్తున్నాయని బంకుల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగానే ఒక బంకులో స్టాక్ పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితిలోనే సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఒకవేళ ఏదైనా కారణాలతో అప్పటికీ స్టాక్ రాకపోతే బంకును మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్తున్నారు. దీంతోపాటు ఎప్పటికప్పుడు సేల్, స్టాక్ వివరాలు పంపాలని బంకుల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలిసింది.

**పల్లెల్లో పరిస్థితి మరింత దారుణం**

ప్రస్తుతం వ్యవసాయమే ఆధారమైన గ్రామణ ప్రజలకు వారి కోతల సమయం. మొన్నటివరకు ఉన్న డీజీల్ వినియోగం ఇక్కడ కూడా మూడింతలయ్యింది. అందుకు కారణం పంట కొత్త కోసం వినియోగించే వాహనాలు ట్రాక్టర్లు తదితర యంత్రాలకు డీజీల్ వాడకం పెరగడమే. ఐతే గత రెండు రోజులుగా గ్రామీణ ప్రాంతాలలో సైతం 50 శాతం బంకుల్లో డీజీల్ కొరత ఏర్పడింది. దింతో వేలాది ఎకరాల్లో ఉన్న పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది.నిత్యం ఎక్కడ బంకులో డీజల్ ఉందని తెలిసిన రైతులు అక్కడ గంటల తరబడి వేచి డీజీల్ కొనుగోలు చేస్తున్నారు. ఐతే వచ్చిన టాంకర్ డీసెల్ 3 గంటల్లోనే ఖాళీ అవుతుండటం మరో మూడు రోజులపాటు వచ్చే పరిస్థితి లేదని బంకుల యజమానులు చెబుతుండటంతో. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ సరి పంట కోత సమయానికి కాక రైతు దిగుబడి కోల్పోవాల్సి వస్తుంది. ఇందుకు తోడు వాతావరణంలో మార్పులు నిన్న నేడు సైతం తెలంగాణని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడటం రైతుకు శాపంగా పరిణమించింది. పెట్టుబడి శ్రమ కలగలపి పండించిన పంట కోయలేని పరిస్థితికి ఒకవైపు డీజీల్ సంక్షోభం మరోవైపు వరణుడి ప్రభావం తోడవ్వడంతో రైతు ఇబ్బందులపాలు కావాల్సి వస్తోంది.

**డబ్బులు కట్టినా ట్యాంకర్ వస్తలేదు..**

తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. ప్రజలకు తాము ఎలాంటి ఇక్కట్లు రాకుండా చుస్తున్నామన్నారు. ఐతే పెట్రోల్ కంపెనీ లు క్రెడిట్ ఫెసిలిటీ ఇవ్వకున్నా తాము డబ్బులు కడుతున్నామని ఐనా పోర్టల్ లో అలాట్ ఐనట్టు చూపిస్తూ బంకులకు టాంకర్ ఇవ్వడం లేదని తెలంగాణ పెట్రోల్ బంక్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పెట్రో కంపెనీలు రెండురోజులుగా ఇంధన పంపిణీలో చేస్తున్న నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు . రాష్ట్రంలో పెట్రో కంపెనీల నిబంధనలు పాటించి 90 శాతం బంకుల యజమానులు డబ్బులు ముందే చెల్లిస్తున్నారన్నారు. ఐనా ట్యాంకర్ల పంపిణీలో జరుగుతున్న ఆలస్యం సమస్యకు కారణమవుతుందన్నారు . ఇందుకుతోడు సోషల్‌మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. పెట్రోల్ బంకుల ముందు నోస్టాక్ బోర్డులు కనిపించడానికి ప్రధాన కారణం తప్పుడు వదంతులు నమ్మి ఒకేసారి జనాలు ఎగబడటం కూడా ఒక కారణమన్నారు.అందరూ తమ వాహనాల కోసం పెద్ద ఎత్తున ఇంధనం కొనుగోలు చేస్తుండటంతో కూడా కొరత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ లో కొంత ఆలస్యం మూలంగా బంకుల్లో సమయానికి స్టాక్ రావడం లేదన్నారు. ఇందుకు పెరిగిన క్రూడ్ నష్టాలను పెట్రో కంపెనీలు తగ్గించుకునేందుకు చేస్తున్న చర్యల్లన్న భావన ప్రజల్లో నెలకొందన్నారు

**పెట్రోల్ నిల్వ చేస్తే ప్రమాదం**

పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది పీఈఎస్‌ఓ నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**




హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు సోమవారం బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ `మెయిల్ అని నిర్ధారించారు. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ `మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# పోలీస్ శాఖకు శివధర్ రెడ్డి విశిష్ట సేవలు

- **ఖచ్చితమైన నిర్ణయాలు, సౌమ్య స్వభావం ఆయన ప్రత్యేకత**
- **మావోయిస్టుల అణచివేతలో కీలక పాత్ర**
- **శాంతిభద్రతల డీజీపీ మహేష్ ఎం భగవత్**
- **శివధర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 :**

దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉత్తమ ఇంటెలిజెన్స్ అధికారులలో శివధర్ రెడ్డి ఒకరని, ఆయన హయాంలో వందలాదిమంది మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారని శాంతిభద్రతల డీజీపీ మహేష్ ఎం భగవత్ గుర్తు చేశారు. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం డీజీపీ కార్యాలయ టీఎస్జీవోస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోలీస్ శాఖలోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని శివధర్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తం గా గుర్తింపు పొందిన ఉత్తమ ఇంటలిజెన్స్ అధికారులలో శివధర్ రెడ్డి ఒకరని కొనియాడారు. ఆయన నాయకత్వంలో వందలాది మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆయన చేపట్టిన 'అరైవ్ అలైవ్' రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపిరెడ్డి మాట్లాడుతూ..నల్గొండ జిల్లాలో తీవ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న సమయంలో శివధర్ రెడ్డి వారిని ఎదుర్కోవడంలో అహర్నిశలు శ్రమించారన్నారు. మావోయిస్టులు ఆయన మీద ఉన్న నమ్మకంతోనే భారీ సంఖ్యలో లొంగిపోయారని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఏ హోదాలో పనిచేసినా తన పరిధి మేరకు ప్రజలకు న్యాయం చేసేందుకే కృషి చేశానని తెలిపారు. గతంలో ఏడు సంవత్సరాలకు పైగా డీజీపీ కార్యాలయంలో పనిచేయడం వల్ల తనకు అన్ని విభాగాలపై పూర్తి అవగాహన ఉందన్నారు. కొత్తగా విధుల్లో చేరిన వారు నామమాత్రంగా కాకుండా పోలీస్ శాఖ సమర్థతను పెంచేలా కష్టపడి పనిచే యాలని సూచించారు. క్షేత్రస్థాయి పోలీసులు విజయం సాధించాలంటే కార్యాలయాల్లోని మినిస్టీరియల్ సిబ్బంది సహకారం ఎంతో అవసరమని ఆయన అన్నారు. కార్యాలయ సిబ్బంది శివధర్ రెడ్డిని మృదుభాషిగా, స్నేహపూర్వక అధికారిగా, కఠిన నిర్ణయాలు తీసుకోగల సమర్థుడిగా అభివర్ణించారు. వివిధ విభాగాల ఉద్యోగులు డీజీపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీజీ స్వాతి లక్రా, చారు సిన్హా, అడిషనల్ డీజీపీ డి.ఎస్.చౌహాన్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, గజరావు భూపాల్, టిఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షుడు ఆర్.ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.శివరంజని పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు గతమే..

# భవిష్యత్తు లేదు

- **ఉద్యమంలో ఏది మాట్లాడినా చెల్లింది**
- **కవిత పార్టీ కుటుంబ గూడుపుఠాణి**
- **కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటా**
- **కాళేశ్వరంపై సీబీఐ విచారణ తరవాతే చర్యలు**
- **మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్తు లేదు.. ఉద్యమ సమయంలో ఎలా మాట్లాడినా ప్రజలు సహించారని సీ¾ఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటుపైనా స్పందించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే అని విమర్శించారు. వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదని, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆరఎస్‌కు ప్రజలతో సంబంధాలు లేవన్నారు. కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని, ఆయన విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి.. ఆయన చావును తానెందుకు కోరుకుంటానని అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్నారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని, ఆయన బతికి ఉంటే తమకు అధికారం రాదని కుటుంబ సభ్యులే భావిస్తున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. ఆయన మరమనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలుసునన్నారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని తెలిపారు. అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఇప్పటికే రెండుసార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని, నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయన్నారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

మొదటిపేజీ తరువాయి

చేపట్టాల్సిన పనులపై శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులకు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో సభ్యుల కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని సూచించారు. వచ్చే సెషన్ నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో ఉండాలని సీఎం రేవంత్ గతంలోనే సూచనలు చేశారు. హెరిటేజ్ భవనాలకు నష్టం కలగకుండా చర్యలు ఉండాలని కూడా సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలన్నారు.

# ప్రతీ కుటుంబ వివరాల నమోదు తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి

పాల్గొని తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకున్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలో ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో స్వీయ జనగణన కార్యక్రమంలో వెబ్‌సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ జనగణనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 ప్రక్రియలో భాగంగా ప్రతీ కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఆకాంక్షించారు.

# అర్హత ఉంటే ఇందిరమ్మ ఇల్లు

మొదటిపేజీ తరువాయి

ఎక్కడా సమస్యలు రాకుండా చూసేందుకు ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, హౌసింగ్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా హౌసింగ్, రెవెన్యూ అంశాలపై లోతుగా సమీక్షించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ప్రస్తావించిన అంశాలపై స్పందించి వెంటనే తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం నిరంతరం ప్రక్రియ అని, గతంలో దరఖాస్తు చేసుకోని వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నా అర్హత ఉంటే ఇంటిని మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా విస్తృతంగా భాగస్వాములు కావాలన్నారు. రాజకీయాలకతీతంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, ఆయా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకునేలా ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. వివిధ కారణాలతో ఇండ్లు నిర్మించుకోలేని వారు తమకు ఇల్లు అవసరం లేదని తెలియజేస్తే వారి స్థానంలో మరొకరికి కేటాయించాలని సూచించారు. ఇంటి బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి అయి రూ.లక్ష రూపాయలు మంజూరు చేశాక వివిధ సాంకేతిక కారణాలతో బిల్లులు రానివారికి తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవారి అభివృద్ధి, సంక్షేమం విషయంలో అధికారులు మానవతా ధృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని, మంచినీరు, కరెంటు, డ్రైనేజి వంటి మౌలిక వసతులు కల్పించాలని ఇండ్లు ఏ స్థాయిలో ఉన్నా తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరతను దృష్టిలో పెట్టుకుని 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా జి ప్లస్ వన్ పద్ధతిలో ఇండ్లను నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించామని చెప్పారు.

**భూ సర్వేతోనే వివాదాలకు శాశ్వత పరిష్కారం**

భూ సర్వేతోనే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఈ దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని చెప్పారు. ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా సర్వే మ్యాపుతో రిజిస్ట్రేషన్ చేస్తున్నామని, రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యాక సర్వే మ్యాపు నెంబరు, భూదార్ నెంబరు కేటాయిస్తున్నామని వివరించారు. సాదా బైనామాలకు సంబంధించి వీలైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. కొనుగోలుదారుడు ఒక్కడే డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని, ఈ దరఖాస్తుల పరిష్కారం మరింత వేగవంతం చేయడానికి వీలుగా ఆర్డీవోలకే అధికారాలను దఖలుపరిచినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా తహశీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని, తొలివిడతలో శిథిలావస్థకు చేరినచోట నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రతీ జిల్లా కేంద్రంలో అత్యాధునిక వసతులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. దశాబ్దాలుగా రెవెన్యూ, ఫారెస్టు, ఎండోమెంట్, వక్ఫ్ మధ్య సరిహద్దు వివాదాలు ఉన్నాయంటూ ఉమ్మడి సర్వే నిర్వహించి ఈ సమస్యలకT శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశాల్లో నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి జి.వివేక్, ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస రెడ్డి, మహ్మద్ షబ్బీర్ అలీ, ఆయా జిల్లా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతం తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్టర్ కేర్ పిల్లలకు ప్రభుత్వం అండ

- **ధ్రువపత్రాలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ**
- **రికార్డుస్థాయిలో 1050మందికి ధ్రువ పత్రాల మంజూరు**
- **మీ బంగారు భవిష్యత్తుకు మాది భరోసా**
- **మంత్రి సీతక్క హామీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 :**

ఇప్పటివరకు ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ఆఫ్టర్ కేర్ పిల్లలు ఇకపై స్వతంత్ర జీవితంలోకి అడుగు పెడుతున్నారని, వారి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం అందజేస్తున్నదని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో సోమవారంనిర్వహించిన చైల్డ్ సేఫ్టీప్రొటెక్షన్ అండ్ సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్లలో నివసిస్తున్న విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆఫ్టర్ కేర్ విద్యార్థులకు ఆధార్, ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ, ఆరోగ్యశ్రీ కార్డులు వంటి కీలక పత్రాలను మంత్రి సీతక్క అందజేశారు. రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో 1055 మంది పిల్లలకు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. అలాగే ఈగల్ ఫోర్స్ తరపున స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం సే నో టు డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో సర్టిఫికెట్ల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ సమస్యలను పూర్తిగా తొలగిస్తూ ప్రభుత్వం ముందడుగు వేసిందని వివరించారు. అనాథ పిల్లలకు ఏకకాలంలో వేల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు అందజేయడం తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ ధ్రువపత్రాలు కేవలం కాగితాలు కావు.. ఇవి మీ భవిష్యత్తుకు బాటలు వేసే సాధనాలు అని మంత్రి పేర్కొన్నారు. కుటుంబ ఆదరణ లేకపోయినా కష్టాలను అధిగమించి ఈ స్థాయికి వచ్చిన విద్యార్థులను అభినందించారు. వారి భవిష్యత్తు భద్రంగా ఉండేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మీ జీవితాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే వారు ఉంటారు.. కానీ మీరు మంచి లక్ష్యంతో ముందుకు సాగాలి అని ఉద్బోధించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయంటూ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ ఉద్దేశాన్ని వివరించారు. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే వేలాది ధ్రువపత్రాలు అందజేశామని, మిగతా ప్రక్రియలు కూడా త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరవేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందుతున్నదని, బాలల భద్రత, పునరావాసం, విద్య, మహిళల సాధికారత కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి చెప్పారు. ప్రతి చిన్నారి భద్రంగా ఉండాలి.. ప్రతి యువకుడు సరైన దిశలో ఎదగాలి.. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి.. అదే తెలంగాణను అగ్రస్థానంలో నిలబెడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధికారులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వం, అధికారులు, సామాజిక సంస్థలు కలిసి ప్రతీ విద్యార్థి భవిష్యత్తు కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు అపర్ణ చందన, సరిత, వందన, వచన్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి, ఈగల్ ఫోర్స్ అధికారులు గిరిధర్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లాలో ట్రావెల్ బస్సు దగ్ధం

- **ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**మెదక్, ఏప్రిల్ 27:**

మెదక్ జిల్లాలోని మాసాయిపేట వద్ద ఎన్‌హెచ్ `44పై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ఈ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగింది. అదృష్టవశాత్తూ డ్రైవర్, క్లీనర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో, దానిని రిపేర్ చేయించడం కోసం హైదరాబాద్ నుంచి మెదక్ తీసుకువచ్చారు. రిపేర్ పనులు పూర్తయిన తర్వాత సోమవారం తెల్లవారుజామున డ్రైవర్, క్లీనర్ బస్సును తీసుకుని తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు. మాసాయిపేట పరిసర ప్రాంతాల్లో ప్రయాణిస్తుండగా, బస్సు ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. మంటలు నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తానికి వ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో డ్రైవర్, క్లీనర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సులో నుంచి కిందకు దూకేశారు. దీంతో వారు క్షేమంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో ఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు గంటసేపు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయా? లేదా రిపేర్ పనుల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# మహిళలు, పిల్లల భద్రతకు 'స్పందన' బృందాలు

- **సీఎం రేవంత్ రెడ్డి**
- **తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రారంభం**
- **24 గంటలు పనిచేసే తక్షణ రక్షణ వ్యవస్థ**
- **డ్రగ్స్ నియంత్రణ, సమాజ భాగస్వామ్యంపై దృష్టి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27:**

మహిళలు, పిల్లల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మహిళల భద్రత కోసం ఇప్పటికే అమలు చేస్తున్న షీ టీమ్స్, స్టాండ్ విత్ హర్ కార్యక్రమాల సరసన కొత్తగా 'స్పందన' తక్షణ రక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా టెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి స్పందన వాహనాలకు ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర పోలీసు అధికారులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మహిళ తన కాళ్ల మీద తాను నిలబడాలంటే భద్రత అత్యంత అవసరమని అన్నారు. మహిళలు చదువు, వ్యాపారం స్వేచ్ఛగా కొనసాగించగలిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులను పూర్తిగా అరికట్టాలని సూచిస్తూ, స్వచ్ఛంధ సంస్థలు, పీస్ కమిటీలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. సమాజంలో వివక్షకు గురయ్యే మహిళలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. స్పందన బృందాలు బాధితుల వద్దకు వెంటనే చేరుకుని మొదట మానసిక ధైర్యాన్ని కల్పించి, అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం, సమాజం కలిసి నిలబడుతాయన్న నమ్మకం కల్పించాలన్నారు. మహిళలపై నేరాలకు కారణంగా మత్తు పదార్థాల వినియోగం పెరుగుతోందని పేర్కొంటూ, డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ దిశగా ఈగిల్ తెలంగాణ ఫోర్స్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. డ్రగ్స్ బారిన పడిన వారి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.
మహిళల ఆర్థిక స్వావలంబన రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారతే రాష్ట్ర ఆర్థిక పురోగతికి పునాది అని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు అధిక ప్రాధాన్యం

- **'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'లో మంత్రి తుమ్మల**

**రఘునాథపాలెం/ఖమ్మం, ఏప్రిల్ 27 :**

ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రైతు వేదికలో సోమవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలనే అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వొచ్చే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పదేళ్లలో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ ప్రభుత్వం యాంత్రీకరణకు నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలివ్వాలని కోరారు. రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై నాలుగేళ్ల పాటు రూ.51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 ఏళ్లపాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చన్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు. రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆహార భద్రత చాలా కీలక అంశంగా మారనుందని, పెరుగుతున్న జనాభా, భూసారం తగ్గడం వంటి సమస్యలు కీలకం కానున్నాయని అన్నారు. వ్యవసాయం సరైన పరిజ్ఞానంతో చేయగలిగితే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందన్నారు. రైతులు యూరియా వాడకం వీలైనంత వరకు తగ్గించాలన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్వయంగా రైతేనని, ఆయన పంట పొలాలలో యూరియా వినియోగించడం జరగదని, ఆర్గానిక్ ఫార్మింగ్‌తో మంచి లాభాలు ఉంటాయని అన్నారు. రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మనం తినే ఆహారం కలుషితం కావద్దని, నేడు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన మేధావులు వచ్చారని, రైతులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎండలకు చెక్.. చలివేంద్రంతో ప్రజలకు ఉపశమనం

- అనంతారం గ్రామంలో నూతన చలివేంద్రం ఏర్పాటు
- సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**



గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామ ప్రజలు, కూలీలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరం. అంబేద్కర్ యువజన సంఘం ముందుకు వచ్చి ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేసవి కాలం ముగిసే వరకు చలివేంద్రం ద్వారా అందరికీ తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము బాల నరసింహ, గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ తలారి భాస్కర్, సంఘం సభ్యులు జోగు వీరయ్య, మల్లగల లక్ష్మి నారాయణ, రామగల్ల అశోక్, చెంది ప్రభాకర్, బుచ్చిగల్ల నర్సింలు, కొమ్ము ప్రవీణ్, రామగల్ల మహిపాల్, మాదారం శ్రీనివాస్, రామగల్ల సామెల్, కొరివి పోచమయ్య, తలారి మహిపాల్, ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన మంబాపూర్ పటేల్ చెరువు అలుగు

- దెబ్బతిన్న అలుగు, రైతుల రాకపోకలకు అడ్డంకి
- వర్షా లకు ముందు మరమ్మత్తులు లేకపోతే ప్రమాద స్థాయి ఎక్కువ
- రాకపోకలకు ముప్పు
- చెరువు అలుగు వెంటనే సరిచేయాలి:రైతుల డిమాండ్:
- ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**(సిరి న్యూస్, గుమ్మడిదల)**



గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల ప్రభావం వల్ల గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ సమీపాన ఉన్న పటేల్ చెరువు అలుగు ప్రమాదకరంగా మారింది. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు అధిక నీటి ప్రవాహం కారణంగా అలుగు కొట్టుకుపోయింది. అలుగుల వద్ద ముందుగా సిమెంట్‌తో రెండు వైపులా బ్రిడ్జిలా సిసి నిర్మాణం చేసినప్పటికీ, వరద నీటి ఒత్తిడికి ఒక వైపు బ్రిడ్జి కొట్టుకు పోయింది. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో నీటి ప్రవాహం లేకపోయినా చెరువు అలుగు వద్ద ఏర్పడిన లోతైన గుంతలు, పక్కల మట్టి కూలిపోవడం వలన పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే ఉంది.

**పంట పొలాలకు పోవడానికి దారి ఇదే**

గుమ్మడిదల ప్రాంతం నుండి మంబాపూర్ పరిధిలోని వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు ఇదే ప్రధాన మార్గం. ఈ దారిలోనే ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అయితే అలుగు దెబ్బతినడంతో వాహనాలు సురక్షితంగా వెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి రాత్రి సమయంలో సరైన వెలుతురు లేకపోవడం అలుగు పక్కన మట్టి జారిపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చే వారు ఈ దారి గుండా వెళితే ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించ చకుండా ముందస్తుగా పరిశీలించి తగిన మరమ్మత్తులు చేపట్టి అలుగును సురక్షి తంగా మార్చాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

**వర్షా లకు ముందు అలుగు మరమ్మత్తులు చేయాలి**

మంబాపూర్ పటేల్ చెరువు అలుగు ప్రస్తుతం దెబ్బతిన్న స్థితిలో ఉండగా వర్షాకాలం వచ్చేవరకు మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. కురిసే వర్షాల ప్రభావంతో సిసి కింద ఉన్న మట్టి కొట్టుకుపోయి, మొత్తం సిసి నిర్మాణం విగిరిపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మంబాపూర్ మరియు పరిసర గ్రామాల వ్యవసాయదారులు తమ పొలాలకు వెళ్లే ప్రధాన మార్గం దెబ్బతినే అవకాశం ఉండటంతో రాకపోకలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని రైతులు తెలిపారు. అధికారులు ముందస్తుగా స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీగా కోదండరాం ప్రమాణ స్వీకారం

- మెదక్ టీజేఏసీ ఆధ్వర్యంలో సన్మానం
- ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి

**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్27(సిరి న్యూస్)**



శాసన మండలి ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా టీ జేఏసీ చైర్మన్ సడిమెల యాదగిరి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సడిమెల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేలా మీరు కృషి చేయాలని కోరారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులను గుర్తించి, వారికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.అదేవిధంగా, త్వరలో తెలంగాణ ఉద్యమం లో కీలక పత్రపోషించిన ఉద్యమ కారులను తీసుకొని వచ్చి కలుస్తామని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్య కమిషన్ సభ్యులు పిఎల్ విశ్వేశరరావు, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, ఓయూ జేఏసీ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రొఫెసర్ కోదండరాం ప్రజా సమస్యల పరిష్కారంలో శాసన మండలిలో తన వంతు పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొల్చారం ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**



టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ కొల్చారం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు తెలిపారు సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ అభివృద్ధి దినోత్సవ సందర్భంగా జెండాను ఎగరవేశారు అనంతరం మాట్లాడుతూ 25 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రైతులకు సాగునీరు మీద ప్రజలకు తాగునీరు అందించిన ఘనత ఆయనకి దక్కిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నుంచి రైతులకు రైతు భరోసా పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందించడంలో విఫలమైందని పేర్కొన్నారు వచ్చే ఎన్నికల్లో మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగర వేయడం ఖాయమని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్. టిఆర్ఎస్ మండల పార్టీ రాజా గౌడ్ బాగా రెడ్డి కొల్చారం గ్రామ ఉపసర్పంచ్ గోపి వార్డు సభ్యులు శేఖర్ చింతల కృష్ణ మాజీ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ ఎర్రోళ్ల శ్రీనివాస్ వనమాల శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌడ్ చిట్యాల యాదయ్య సిద్ధిరాములు సురేష్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా ప్రజాభివృద్ధికి సహకరించాలి

- వివాదాలకు దూరంగా ఉండి అభివృద్ధిపై దృష్టి సారించాలి
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 ( సిరి న్యూస్ ):**

ప్రజాప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా పనిచేసి ప్రజాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కొన సాగుతున్న సవాల్–ప్రతిసవాళ్లు, రాజీనామాల అంశాలపై చైర్మన్ స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధి ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు ఎవరికీ ఉపయోగపడవని తెలిపారు. ఇలాంటి విమర్శల వల్ల ప్రజల సమస్యలు పక్కన పడిపోతాయని, అభివృద్ధి పనులు కూడా ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అన్ని వార్డుల కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని, పరస్పర సహకారం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని చెప్పారు. వివాదాలకు దూరంగా ఉండి ప్రతి వార్డు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాజకీయ భేదాలు పక్కన పెట్టి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగితేనే మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడం అందరి బాధ్యత అని, అందరూ కలిసి పనిచేస్తేనే ప్రగతి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్యారెడ్డి కౌన్సిలర్లు ఆకుల మాధవి, మద్ది సోని, గౌసియా బేగం, పద్మ, కుమార్ గౌడ్, చక్రవాణి, కిషన్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం





**మునిపల్లి ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**

మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలోడి, బుసిరెడ్డిపల్లి, మగ్గుంపల్లి గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.పెద్దలోడి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మొగులయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్నే ప్రేమానంద్, యూత్ అధ్యక్షుడు నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సువర్ణ సుధాకర్,మాజీ ఎంపిటిసి వెంకటేశం మరియు రాములు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.మగ్గుంపల్లి గ్రామంలో సర్పంచ్ సరళ దయానంద్, ఉప సర్పంచ్ రామలక్ష్మి శేఖర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జామ్షీద్ పటేల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా గ్రామస్తులు హాజరయ్యారు.బుసిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ గడిల రమేష్ జెండా ఆవిష్కరించగా వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.కార్యకర్తల ఐక్యతతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# పటాన్ చెరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**రామచంద్రాపురం, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ బస్ స్టాప్ వద్ద, రామచంద్రాపురం బాలవిహార్ పార్క్ సమీపంలో, అలాగే పటాన్‌చెరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో పాటు గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, విద్యా మరియు వైద్య రంగాల్లో సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిందని తెలిపారు.పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాల్లో పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య కురుమ, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పృథ్వీ రాజ్, సాయి చరణ్ గౌడ్, పరమేష్ యాదవ్, గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దుర్తి ఏప్రిల్ 27, (సిరి న్యూస్) :**

వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం తెలంగాణ జెండాను వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు జెగ్గ అశోక్ గౌడ్ ఎగురవేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు తెలంగాణ నినాదాలతో మార్మోగిస్తూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అందరికీ స్వీట్లు పంచి, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలో స్థానిక నాయకులు, కృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, రమేష్ చందర్ గుప్తా, రమేష్ గుప్తా,గ్రామ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శాఖరం శ్రీనివాస్ గౌడ్,పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెల్దుర్తిలో ఘనంగా బిఆర్ఎస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి ఏప్రిల్ 27, (సిరి న్యూస్) :**



వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం తెలంగాణ జెండాను వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు జెగ్గ అశోక్ గౌడ్ ఎగురవేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు తెలంగాణ నినాదాలతో మార్మోగిస్తూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అందరికీ స్వీట్లు పంచి, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలో స్థానిక నాయకులు, కృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, రమేష్ చందర్ గుప్తా, రమేష్ గుప్తా,గ్రామ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శాఖరం శ్రీనివాస్ గౌడ్,పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మునిపల్లిలో షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మునిపల్లి ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 86 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసి చైర్మన్ రాయికోడ్ యం. సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేసి, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఎంపీడీవో, ఎంఆర్ఓ, మండల సీనియర్ నాయకులు ఖమ్మంపల్లి సంగన్న, తాజా మాజీ ఎంపీటీసీ పాండు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయత్ కార్యదర్శులు, మండల నాయకులు మక్సూద్ పటేల్, మాజీ సర్పంచులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# గోమాత రక్షణకు చర్యలు తీసుకోవాలి



**మునిపల్లి ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**

గోమాత సంరక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ గోమాత సంరక్షణ సమితి మునిపల్లి కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి హిందువుల సంతకాల సేకరణ చేపట్టి, ఆ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మునిపల్లి మండల ఉప తహసీల్దార్‌కు అందజేశారు.గత పది రోజులుగా మండలంలోని గ్రామాల వారీగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిన సమితి సభ్యులు, గోమాత సంరక్షణకు కఠినమైన చట్టాలు అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు తమ అభ్యర్థనను తెలియజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గోమాత సంరక్షకులు, సమితి నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గోమాత రక్షణ కోసం భారీ ర్యాలీ




**వెల్దుర్తి ఏప్రిల్ 27, (సిరి న్యూస్):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గోమాత రక్షణ కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక విఠలేశ్వర స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోమాత సంరక్షణ ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అన్నారు. సమాజంలో గోవుల సంరక్షణ కు ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. అందులో గోమాతను దేశమాతగా గుర్తించాలి,గోవదను పూర్తిగా నిషేధించాలి,గోవులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ధర్మ జాగ రణ ప్రముఖ టైలర్ పోచయ్య, వెల్దుర్తి మండల నాయకుడు కరే వెంకటేశం,బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ పటేల్, వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, యశ్వంతరావుపేట సర్పంచ్ మల్లేష్, శేఖర్ గౌడ్, యుగేందర్, కిచ్చు గారి గోనేష్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

- **చైర్మన్ కుమార్ గౌడ్**

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**



వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వాసవి మాత విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా గుర్తించి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, గుమ్మడిదలలో ఆదివారం ఈ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆర్యవైశ్య సమాజానికి ఆరాధ్యదేవతగా భావించబడుతూ, అహింసా సిద్ధాంతం, ధర్మం, సమానత్వం వంటి విలువలకు ప్రతీకగా నిలిచిన మహనీయురాలు. ఆమె ఆచరణలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వాసవి మాత సమాజానికి శాంతి, సహనం, ధర్మబద్ధత అనే గొప్ప విలువలను అందించారు. ఆమె చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జయంతిని అధికారికంగా ప్రకటించడం ఎంతో సంతోషకరం. ఇలాంటి మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించడం ద్వారా యువతకు మంచి సందేశం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తుల రమేష్ , చూర్ణం చక్రపాణి, నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాసరెడ్డి, హుస్సేన్, దాసరి ఆంజనేయులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమతూల్య ఎరువుల పైన అవగాహన కార్యక్రమం

**వెల్దుర్తి ఏప్రిల్ 27, (సిరి న్యూస్):**



వెల్దుర్తి మండలం ఆరెగూడెంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి, వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో సమతుల్య ఎరువుల యాజమాన్యం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంబాజి దత్తాత్రేయ నల్కర్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ కెవికెతునికి మాట్లాడుతూ రైతు సోదరులు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ప్రతి పంటకు సూచించబడిన మోతాదులో ఎరువుల వినియోగం చేస్తూ భూమి యొక్క ఆరోగ్యం కాపాడాలని తెలిపారు. డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి, సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ మరియు మట్టి నమూనా పరీక్షల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తూ మట్టి నమూనా పరీక్ష ఆధారంగా పోషక యాజమాన్య పద్ధతులు చేపట్టాలని సూచించారు అలాగే రైతులకు సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను గురించి వివరించడం జరిగింది. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి మాజిద్ అలీ, మాట్లాడుతూ యాసంగి పంట తర్వాత రైతు సోదరులు జీలుగు గాని జనము వంటి పచ్చ రొట్టె పంటలు వేసి 45 రోజుల తర్వాత భూములు కలియ దున్నడం ద్వారా భూమిలో సారం పెరిగి భూమి యొక్క ఆరోగ్యం మెరుగుపడి రైతు సోదరులు అధిక దిగుబడులు పొందవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో అరెగూడెం సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి, ఏఈఓ మాజిద్ అలీ, రైతులు పాల్గొనడం జరిగింది.

# పార్క్‌లో చెట్లు తొలగింపు... జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమా?

- **బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీలో ఘటనపై అధికారులపై విమర్శలు**
- **వృక్షాల తొలగింపుతో పార్క్ రూపురేఖలు మార్పు**
- **రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదు**
- **అనుమతులు లేకుండానే చర్యలపై ఆరోపణలు**
- **చెట్ల ఆనవాళ్లు కనిపించక మరిన్ని సందేహాలు**

**రామచంద్రపురం, ఏప్రిల్ 27, (సిరి న్యూస్):**




భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీ పార్క్‌లో జరిగిన వృక్షాల తొలగింపు ఘటనపై జీహెచ్ఎంసీ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏండ్లుగా పెరిగిన చెట్లను ఒక్కసారిగా తొలగించడంతో పార్క్‌లోని పచ్చదనం దెబ్బతింది.స్థానికుల వాదన ప్రకారం, ఈ చర్యలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అన్నది స్పష్టంగా తెలియడం లేదు. ఇంత పెద్ద స్థాయిలో చెట్ల తొలగింపు జరగడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని వారు అంటున్నారు.ఘటనకు గణనీయమైన రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అక్రమంగా జరిగితే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా తొలగించిన చెట్ల ఆనవాళ్లు కూడా అక్కడ కనిపించకపోవడం మరో వివాదాస్పద అంశంగా మారింది. వాటిని ఎక్కడికి తరలించారు? ఎవరి ఆధీనంలోకి వెళ్లాయి? అన్న ప్రశ్నలు ఇంకా అనుత్తరంగానే ఉన్నాయి.పబ్లిక్ ప్రదేశాల్లో వృక్షాల సంరక్షణకు బాధ్యత వహించాల్సిన జీహెచ్ఎంసీ ఈ విషయంలో మౌనం పాటించడం స్థానికుల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఈ నేపథ్యంలో వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు."పార్క్‌లను కాపాడాల్సిన అధికారులు స్పందించకపోతే... ప్రజలే ఎవరిని ఆశ్రయించాలి?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

# కాకతీయ నగర్ థీమ్ పార్క్ ప్రారంభం

- **ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎంసీ కమిషనర్ శ్రీజన**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 27, (సిరి న్యూస్):**



రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో నిర్మించిన థీమ్ పార్క్‌ను సోమవారం అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. హెచ్ఎండిఏ నిధులతో సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో ఈ పార్క్ నిర్మాణం జరిగింది.గతంలో తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాలనీ అధ్యక్షుడు అమృత్ సాగర్ మరియు కార్యవర్గ సభ్యులతో కలిసి సీఎంసీ కమిషనర్ శ్రీజనను కలిసి విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన కమిషనర్ శ్రీజన సోమవారం పార్క్‌ను అధికారికంగా సీఎంసీకి హ్యాండోవర్ చేసుకుని, సంబంధిత అధికారులతో కలిసి పార్క్‌ను సందర్శించారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇకపై పార్క్ నిర్వహణ బాధ్యతలను సీఎంసీ చేపడుతుందని తెలిపారు. ప్రజలు పార్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్క్ సందర్శన సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు సొసైటీ కార్యాలయం పై మహిళా సంఘ భవనం నిర్మించాలని కోరగా, దీనిని త్వరలోనే మంజూరు చేసి, భవనం నిర్మాణం పూర్తైన అనంతరం స్వయంగా వచ్చి సమావేశంలో పాల్గొంటానని కమిషనర్ హామీ ఇచ్చారు.కాకతీయ నగర్ థీమ్ పార్క్‌ను ఈరోజు నుంచి పునఃప్రారంభించిన సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మరియు కాలనీ వాసులు కమిషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 'నీట్' కు అన్ని ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ ఏప్రిల్,27(సిరిన్యూస్)**




మే 03న జరగనున్న యూజీసీ-నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ టీజీ ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, ఇంటర్మీడియట్ ,పోస్టల్, ఆర్డిఓ విద్యా, వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 03న మధ్యాహ్నం ,02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈ నెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీట్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ హుస్సేన్ ఇతర అధికారులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

# సంక్షేమం, అభివృద్ధి వైపే



- మెదక్ లో అన్ని పార్టీల దుకాణం బంద్
- సంక్షేమ పథకాలను మరింతగా ప్రజలకు చేరువ చేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
- నాలుగూ కాంగ్రెస్ కైవసం
- మున్సిపల్ కో అప్షన్ సభ్యుల ఏకగ్రీవం

**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్27(సిరి న్యూస్)**

అభివృద్ధి, సంక్షేమం, సేవనే ఆదరిస్తున్నారని, ఇందుకు నిదర్శనం మెదక్ మున్సిపాలిటీలో కో అప్షన్ సభ్యులను నలుగురిని ఏకగ్రీవం చేసుకుందని మెదక్ ఎమ్మెల్యే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు.సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కో అప్షన్ సభ్యుల ఎన్నిక, మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకార్షితులై బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో మెదక్ లో అన్ని పార్టీల దుకాణాలు బంద్ అవుతాయని ధీమావ్యక్తం చేశారు.మెదక్ అభివృద్ధి యే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కో అప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించగా బిఆర్ఎస్ తరుపన నామినేషన్ వేసిన అభ్యర్థులు గైర్హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ తరుపన నామినేషన్ వేసిన రాగి వనజ, తాహేర్ అలీ, కొర్వి రాములు, అనూష లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. అనంతరం నూతన కో అప్షన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ చేతుల మీదుగా నియామకపు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతన సభ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో మున్సిపల్ సిబ్బంది ఎజెండా ప్రవేశపెట్టగా బిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు బట్టి ఉదయ్, మామిళ్ళ ఆంజనేయులు లు పలు సమస్యలను లేవనెత్తి అనంతరం నూతన కో అప్షన్ సభ్యులకు తమ పార్టీ పక్షాన స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆవరణలో నూతన వాటర్ ట్యాంకర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణలో టపాసులు పేల్చి జై కాంగ్రెస్.. జై మైనం పల్లి అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినదించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు,అరుణార్తి వెంకట రమణ, తోడుపునూరి శివ రామకృష్ణ, లక్ష్మి ముత్యంగౌడ్,హరిత నర్సింగ్ రావ్, శంశున్నిస్సా బేగం, సోహెల్, జుబేర్ లతో పాటు పలువురు కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ కాలనీలో పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణం

- పనులు ప్రారంభం
- ఆలయ నిర్మాణానికి 10 లక్షలు విరాళం ప్రకటించిన గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**



పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని అంబేద్కర్ కాలనీలో శిధిలావస్థకు చేరుకున్న పోచమ్మ దేవాలయాని పునర్నిర్మాణం పనులు ప్రారంభించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శంకర్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణానికి అవసరమైన మొత్తం ఖర్చు సుమారు రూ.10 లక్షలు విరాళంగా అందజేస్తామని తెలిపారు. ఆధ్యాత్మికంగా దేవాలయాన్ని అభివృద్ధి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మే నెల 4వ తేదీన శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి నేతృత్వంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, చక్రపాణి, అనంతారం సర్పంచ్ కొమ్ము శ్రీను, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, సత్యనారాయణ మహేష్, దర్గా శీను, ఆంజనేయులు, గోపాల్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తుడుం రవి, దప్పుశ్రీను, రాంచందర్, తుడుంరాజు, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల నడుమ బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- పారిశ్రామిక వాడలో గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 (సిరి న్యూస్ ):**



గుమ్మడిదల మండలంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పార్టీ శ్రేణులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మాధవి, పద్మ, మద్ది సోని, పొన్నాల ప్రమీల, గౌసియా బేగం, చక్రపాణి, కిషన్, కుమార్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి వెంకట్రామిరెడ్డి, మద్ది శేఖర్ రెడ్డి , విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, వడ్ల శ్రీకాంత్ చారి, హుస్సేన్, చాకలి ప్రకాష్, కమటం జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం**

గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, మంబాపూర్, కానుకుంట, రామ్ రెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామాల తోపాటు మున్సిపాలిటీ కేంద్రంలోని బొంతపల్లి, దోమడుగు, వీరన్న గూడెం గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణి నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు.

# ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన పార్టీ బిఆర్ఎస్

- కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్‌తోనే తెలంగాణ సాధన.
- మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్.
- పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు.
- బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**మెదక్ఏప్రిల్,27(సిరిన్యూస్)**



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక మలుపుగా నిలిచిందని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులుఅన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందని పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ కోసం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగిన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ఒక వేదికగా మారిందన్నారు. కేసీఆర్ దూరదృష్టి, పట్టుదల వల్లే ఉద్యమం సాఫల్యం సాధించిందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు పార్టీ నిరంతరం కృషి చేసిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని చెప్పారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిందన్నారు. రైతులకు సాగునీరు,24 గంటల విద్యుత్, పేదలకు గృహాలు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందని వివరించారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల మెరుగుదలలో కూడా ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు.ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తోందని, భవిష్యత్తులో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణగౌడ్,లింగారెడ్డి,కౌన్సిలర్లు దీపక్ కుమార్,సోహెల్, మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం, చంద్రకళ, విజయలక్ష్మి,ఆర్కే శ్రీనివాస్,నాయకులు ప్రభురెడ్డి, ఏనుగుల రాజు,గట్టేష్,సాదిక్, ఇందాద్, సాయగౌడ్, ఇస్మాయిల్, సునీల్, సాయికుమార్,మహిళా నాయకురాలు రాధా,లత తదితరులు పాల్గొన్నారు.

# పగలే వెలుగుతున్న విద్యుత్ దీపం

**నామమాత్రపు పర్యవేక్షణ..**

**పట్టించుకోని అధికారులు.**

**ఇది రజాక్ పల్లి గ్రామ విద్యుత్ అధికారుల తీరు.**

**రామాయంపేట,(నిజాంపేట) ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**



విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుంది. విద్యుత్ దీపాల నిర్వహణలో ఉన్న సమస్య లను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగు తుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. దీంతో వినియోగదారులకు భారమవుతుంది. నిజాంపేట మండల పరిధిలోని రజక్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలపై తాత్కాలిక రేషన్ దుకాణంకు ఏర్పాటుచేసిన ఎల్ఇడి లైట్ పగలే వెలుగుతున్న దృశ్యం గ్రామస్తులకు కనిపించింది. అధికారుల ఇంత నిర్లక్ష్యమా అంటూ నివ్వెర పోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి పగటిపూట విద్యుత్ ను అరికట్టాలని గ్రామస్తులు కోరారు.

# పోరాటమే ఊపిరిగా గమ్యాన్ని ముద్దాడిన గడ్డ తెలంగాణ

**పాతికేళ్ల ప్రస్థానం గులాబీ జెండా జైత్రయాత్ర**

**మండల వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు**

**ఆమీన్ పూర్ ఏప్రిల్ 27 సిరి న్యూస్**



భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ ఆలయం ఎదురుగా బిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ఆవిర్భవించిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నందారం నరసింహ గౌడ్, తలారి రాములు ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బొల్లారంలో ఇంధన సెగ పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు

**చుక్క పెట్రోలు దొరకక వాహనదారుల విలవిల**

**ప్రభుత్వానిది భరోసా బంకుల వద్ద నిరాశ**

**కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటనలు బేకతార్**

**జిన్నారం ఏప్రిల్ 27 సిరి న్యూస్**




బొల్లారం డివిజన్ పరిధిలో సోమవారం ఉదయం పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు దర్శనం ఇవ్వడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. బంకుల వద్ద వాహనాలు ఆపి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇంధనం లేక ప్రయాణికులు పరేషాన్ అవుతున్నారు.ప్రయాణికుల అవస్థలు పెట్రోల్,డీజిల్ లభించకపోవడంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, కూలీలు మరియు అత్యవసర పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు నడిరోడ్డుపై చిక్కుకుపోతున్నారు. బంకుల వద్ద పడిగాపులు, ఒక్క చుక్క ఇంధనం దొరుకుతుందేమో అన్న ఆశతో గంటల తరబడి బంకుల ముందే వాహనదారులు పడిగాపులు కాస్తున్నారు. బోసిపోయిన పెట్రోల్ పంపులు నో స్టాక్ బోర్డులు దర్శనం ఇవ్వడంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు కొన్నిచోట్ల మేనేజ్మెంట్ తో వాగ్వాదానికి దిగుతున్నారు. రవాణా వ్యవస్థ పై ప్రభావం ఆటోలు, ప్రైవేట్ వాహనాలు నడవకపోవడంతో సాధారణ ప్రజలు గమ్యస్థానాలకు చేరుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ప్రకటనలు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు కేంద్ర మంత్రులు, పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ నిల్వలు పుష్కలంగా ఉన్నయని ఎవరు ఆందోళన చెందవద్దని అధికారిక ప్రకటనలు విడుదల చేసినప్పటికీ, ప్రభుత్వ భరోసా కు భిన్నంగా బొల్లారం, జిన్నారం,అమీన్ పూర్ వంటి ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులు నో స్టాక్ అని బోర్డులు పెట్టడం జరిగింది. ప్రభుత్వాలు కేవలం కాగితాల మీద టీవీల్లో ప్రకటనలు ఇస్తున్నాయని గ్రౌండ్ లెవెల్లో పరిస్థితిని పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఏళ్ల తరబడి రోడ్డు సమస్య... అధికారుల దృష్టికి

**మునిపల్లి, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలంలోని మగ్గుంపల్లి గ్రామ చౌరస్తా వద్ద రోడ్డు సమస్య తీవ్రంగా మారింది. పలుమార్లు కంకోల్ టోల్ ప్లాజా యాజమాన్యం, ఎన్‌హెచ్ఏఐ అధికారులను సంప్రదించినా పరిష్కారం కనిపించక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో బురదలోనే ప్రయాణం చేయాల్సి వస్తోందని, విద్యార్థులు, స్కూల్ బస్సులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా గ్రామంలోకి చేరలేని పరిస్థితి నెలకొంది. ఇటీవలే కాక గతంలో కూడా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, రెండేళ్ల క్రితం సరైన అప్రోచ్ రోడ్, లైట్లు లేకపోవడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయిన సంఘటనను గ్రామస్తులు గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో గ్రామస్తుల సంతకాలతో వినతి పత్రాన్ని సిద్ధం చేసి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్‌కు అందజేశారు. ఆయన ఆధ్వర్యంలో గుల్బర్గా హెడ్ ఆఫీస్‌లో ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్‌ను కలిసి సమస్యను వివరించారు.దీనిపై స్పందించిన ఎన్ హెచ్ ఏ ఐ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్, త్వరలోనే ప్రాంతాన్ని సందర్శించి సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ ఏప్రిల్ 27 ( సిరి న్యూస్ )**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు కొండాపూర్ మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ స్థాపన నుంచి ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్, సర్పంచ్ అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్మోదిన్ , నాగయ్య, సత్యానందం, నాగేష్, శ్యామ్ రావు, అరవింద్ రెడ్డి, ప్రకాశ్, వెంకటేశం, రాము, మధుసూదన్, ప్రేమానందం, ఇస్మాయిల్, నఫీజ్, పేరోజ్, అజీమ్, రఫీ ప్రభూ గౌడ్, ముజామిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యంలో పొందాల్సిన హక్కులు

### బాలలకు అందేలా చూడాలి

### బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన.



**రామాయంపేట,(నిజాంపేట)ఏప్రిల్ 27(సిరి న్యూస్):**

బాల్యంలో పొందాల్సిన అన్ని హక్కులను బాలలకు అందే విధంగా చూడాలని తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్ వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలబాలికల హక్కుల పరిరక్షణపై సోమవారం రోజు అవగాహన కల్పించి మాట్లాడారు. బాల బాలికలందరికీ చదువు, ఆరోగ్యంతో పాటు భద్రత ముఖ్యమన్నారు. బాలలతో పనిచేయించడం, బాలల ఆక్రమ రవాణా నేరమన్నారు. బాలికలు లైఫ్ స్కిల్స్ తో పాటు స్వయం రక్షణకు కావలసిన జాగ్రత్తలు తెలుసుకోవాలని, ముఖ్యంగా ఉదయం పూట క్రీడలతో పాటు శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ఆపదలు వచ్చినా, బాల్య వివాహాలు, బాలలకు శిక్షించిన 1098 ఫోన్ ద్వారా తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి , సర్పంచు నరేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ సభ్యులు జిపి స్వామి, తిరుపతి, వెంకటేశం తదితరులు ఉన్నారు.

## రామాయంపేటలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**రామాయంపేట, ఏప్రిల్ 27 (సిరి న్యూస్)**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామాయంపేటలో పట్టణంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ , పుట్టి విజయలక్ష్మి యాదగిరి , సొసైటీ చైర్మన్ బాధే చంద్రం, చౌదరి సుప్రభాత్ రావు , కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్ , మాధవి రమేష్, యూత్ అధ్యక్షుడు రోయ్యాల నవీన్, మరియు గొల్ల రాజు ,అహ్మద్ , సీనియర్ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గోమాతని జాతీయ జంతువు గోమాతగా ప్రకటించండీ



**హత్నూర, ఏప్రిల్ 27,(సిరి న్యూస్)**

హత్నూర మండల కార్యాలయంలో గోరక్ష కార్యకర్తలు తహసిల్దార్ ఫర్హీన్ షేక్ కు వినతిపత్రం అందజేశారు.భారత దేశంలో ఉన్న 5500 కు ఎం ఆర్ ఓ పైగా మండలాలలో సోమవారం గోమాతని జాతీయ జంతువుగా గోమాతగా ప్రకటించాలని వినతిపత్రంలో వివరించడం జరిగింది. వినతిపత్రం రాష్ట్ర గవర్నర్, సీఎం, రాష్ట్రపతి , ప్రధాన మంత్రి కి చేరేలాగా రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హత్నూర మండలం గోరక్ష కార్యకర్తలు , హత్నూర మండల హిందూ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజలిచ్చిన అధికారం పదవిలో కొనసాగుతా

- **రాజీనామా చేయమనే అర్హత ఎవరికి లేదు**
- **రాజీనామా అంశంపై వైస్ చైర్మన్ సంధ్య రెడ్డి వివరణ**



**గుమ్మడిదల, ఏప్రిల్ 27 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీలో గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న రాజీనామాల అంశంపై మున్సిపల్ వైస్ చైర్మన్, మొదటి వార్డు కౌన్సిలర్ చిమ్ముల సంధ్య రెడ్డి స్పష్టత ఇచ్చారు. గత రెండు రోజులుగా 13వ వార్డు, ఒకటో వార్డుపై జరుగుతున్న రాజీనామాల సవాల్ ప్రతి సవాల్ ఆరోపణలపై మున్సిపల్ వైస్ చైర్మన్ సమాధానం చెప్పడంతో సమస్య సద్దుమణిగి పోయింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఛాంబర్లో ఆమె సోమవారం మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఒకటో వార్డు కౌన్సిలర్గా తనను రాజీనామా చేయమని ఎవరూ ఆదేశించే అధికారం లేదని ప్రజల అభిప్రాయం ప్రకారమే తాను నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఇటీవల 13వ వార్డు సంబంధించి వెలువడిన సవాళ్లపై స్పందిస్తూ తాను ఎవరిని రాజీనామా చేయమని చెప్పలేదని, అలాంటి వ్యాఖ్యలు ఎక్కడ కూడా చేయలేదని పేర్కొన్నారు. ఇక తన పేరుతో వినిపిస్తున్న సవాళ్ల విషయానికి వస్తే అవి తన వ్యక్తిగత అభిప్రాయాలు కాదని, వాటిని తనతో అన్వయించడం సరైనది కాదని తెలిపారు. ఏవైనా విషయాలు ఉంటే సంబంధిత వ్యక్తులతో చర్చించుకోవాలని సూచించారు. ప్రజలే తనకు అధికారం ఇచ్చారని, వారి సేవలోనే తాను కొనసాగుతానని చెప్పారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం అవసరమని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రతి ఒక్కరి ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టినందున జీవించుకోలేకపోతున్నారని అన్నారు. ఈ ప్రకటనతో గత రెండు రోజులుగా కొనసాగుతున్న చర్చలకు స్పష్టత వచ్చి పరిస్థితి శాంతింప చేశారు.

# లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి, సంతోష్

**జోగిపేట, ఏప్రిల్ 27, (సిరి న్యూస్):**



జోగిపేట లయన్స్ క్లబ్ 2026–27 సంవత్సరానికిగాను నూతన కమిటీ అధ్యక్షునిగా జిఆర్. మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జోగిపేటలోని లయన్స్ క్లబ్ భవనంలో సీనియర్ సభ్యుడు ఎస్.నారాయణరెడ్డి ఎలక్షన్ కమిటీ చైర్మన్గా వ్యవహరించగా, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎస్.రవీందర్ గౌడ్ పర్యవేక్షణలో క్లబ్ అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జీఆర్.మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శిగా మున్నూరు మల్లేశం, కౌశాధికారిగా గడ్డమీది సంతోష్ కుమార్, ఉపాధ్యాక్షుడిగా కొత్త శ్రీనివాస్, జీఎస్‌టీ కన్వీనర్గా ఎం. పద్మనాభరెడ్డి, మెంబర్ షిప్ కమిటీ చైర్మన్గా ఎస్.నారాయణరెడ్డి, పీఆర్ఓగా ఎ.రాంబాబు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, ఎస్.జగన్మొహన్‌రెడ్డి, డాక్టర్ అనంతరెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, హరినారాయణ వర్మ, ఎం.జగన్మోహన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**సభ్యత్వ రుసుములు సకాలంలో చెల్లించాలి**

2026–27 సంవత్సరానికిగాను ఎన్నికైన నూతన కమిటీ ఆధ్వర్యంలో క్లబ్ సేవా కార్యక్రమాలు జూలై 1వ తేది నుంచి కొనసాగుతాయని డిస్ట్రిక్ట్ లయన్స్‌క్లబ్ పీఆర్ఓ డాక్టర్ అనంతరెడ్డి తెలిపారు. త్వరలో (ఇన్‌స్టాలేషన్ నైట్) ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు. సకాలంలో సభ్యత్వ రుసుమును సభ్యులందరూ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ మాజీ అధ్యక్షులు హరినారాయణ వర్మ, ఎ.రాంబాబు, మాణిక్‌రెడ్డి, సభ్యులు జాన్‌పాల్, కొత్త శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి దేవతల నిలయం మన గోమాత

- **గోరక్షనే దేశరక్షణ గోమాతను కాపాడుకుందాం**
- **చట్టం అమలు కావాలి గోవుకు రక్షణ దక్కాలి**
- **ప్రభుత్వ మా... నీ చట్టం ఎక్కడ ?**

**అమీన్ పూర్ ఏప్రిల్ 27 సిరి న్యూస్**



దేవతల నిలయం పురాణాల ప్రకారం గోమాత శరీరంలో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారు. అందుకే ఆవును పూజిస్తే సమస్త దైవాలను పూజించినట్టే, అమీన్పూర్ మండల బాజాపా అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మన్ ఆహ్వాన అబియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో అమీన్పూర్ తహసిల్దార్ వెంకటేష్ కు రామచంద్రపురం తాసిల్దార్ సరస్వతికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాతను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఇక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. దేశమంతట గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని జీవిత ఖైదీ వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి కేవలం జైలు శిక్ష కాకుండా వారి ఆస్తులను జప్తు చేయడం వంటి కఠిన నిబంధనలను అమలులోకి తేవాలని ఆయన అన్నారు. ఆర్థిక ప్రోత్సాహకాలు గోమయం పేడ గోమూత్రం కొనుగోలు చేసే ప్రభుత్వమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తే రైతుకు ఆవు భారం కాకుండా ఆదాయ వనరుగా మారుతుంది. గో శాలల బలోపేతం పాలు ఇవ్వని పశువులను రైతులు వదిలేయకుండా ఉండాలంటే ప్రభుత్వం ప్రతి మండలంలో అత్యధిక ప్రభుత్వ గోషాలను నిర్మించి వాటి నిర్వహణ బాధ్యతను స్థానిక సంఘాలకు అప్పగించాలి.ఈ కార్యక్రమంలో గోశాల ప్రధాన కార్యదర్శి విఠల్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీర ధర్మజ స్వామి, గోశాల రాజస్థానీ మండలి సభ్యులు, దీపక్ ,పరమేశ్వర్ ,బచానారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్ కైలాస్ ,మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, శుక్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

- **తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు.**

**రామాయంపేట, ఏప్రిల్ 27(సిరి న్యూస్)**



గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని స్థానిక ఎమ్మార్వో రజిని కుమారికి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు ఎమ్మార్వో ద్వారా రాష్ట్రపతి గవర్నర్ మరియు దేశ ప్రధానికి వినతి పత్రాలు పంపడమైనది. ఈ దేశంలో హిందువులు పరమపవితంగా భావించే గోమాతను జాతీయ ప్రాణిగా జాతీయ జంతువుగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ మధ్యకాలంలో ఆవులపై అనేక దాడులు జరిగి. చివరికి ఆవు అనేది అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందనీ,నిత్యం మనము ఆవు దార స్వచ్ఛమైన ఆక్సిజన్ తో పాటు పాలు పెరుగు ఆవు నుంచి వచ్చే పేడను కూడా హిందువులు పరమ పవిత్రంగా భావిస్తూ ఉంటారనీ,ఆవును మేము ఒక దేవతగా పూజిస్తాము ఈ దేశంలో హిందువుల మనోభావాలను రక్షించడం కోసం మా గోమాత అయిన ఆవును జాతీయ ప్రాణిగా జాతీయ జంతువుగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఆవులను కొన్ని వర్గాల వారు భక్షించడం అనేది చాలా బాధాకరం దాన్లో భాగంగా అనేక ఆవులను వధిస్తూ ఉన్నారు ఈ ఆవులు జాతీయ జంతువుగా ప్రకటించినట్లయితే ఇటువంటి పదశాలలన్నింటిని కూడా వెంటనే మూసివేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. అందుకే రాష్ట్రపతి ,దేశ ప్రధానమంత్రి, గవర్నర్లకు ,ఎమ్మార్వో ద్వారా వినతి పత్రాలు సమర్పించడం చేస్తున్నామని బిజెపి నాయకులు తెలిపారు.బిజెపి రామాయంపేట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అక్కన్న పేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి,రాంపూర్ గ్రామ సర్పంచ్ పోన్నబోయిన ప్రవీణ్ కుమార్, ఓబీసీ స్టేటస్ నెంబర్ చింతల శేఖర్, కటిక కార్తీక్ బాసం అనిల్ కుమార్ ఈప్ప రవీందర్ డాక్టర్ బాలరాజ్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'గో'వదను నిషేధించి గోమాతనుజాతీయ జంతువుగా ప్రకటించాలి

### నిజాంపేటలో తహసిల్దార్ కు వినతిపత్రం.

**రామాయంపేట,(నిజాంపేట)ఏప్రిల్ 27(సిరి న్యూస్): '**

గో'వదను నిషేధించి 'గో'మాతను జాతీయ జంతువుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ద్వారా రాష్ట్ర గవర్నర్, దేశ ప్రధానికి వినతి పత్రాన్ని అందజేశారు. నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రోజు మండల బిజెపి సర్పంచులు, నాయకుల ఆధ్వర్యంలో గోరక్షణపై వినతి పత్రం అందజేసి మాట్లాడారు దేశంలో హిందువులు పరమ పవిత్రంగా భావించే గోమాతలపై జరుగుతున్న హింస, దాడులను అరికట్టాలేక పోతే గోవులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుందని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సర్పంచులు నరేందర్, ప్రవీణ్, మాజీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సిద్ధిరాంరెడ్డి, ఆముద రాజు, బాబు, సతీష్ గౌడ్ కరుణాకర్, నాగరాజు, స్వామి గౌడ్, దేవరాజు తదితరులు ఉన్నారు.





# యమలోకంలోని చిత్రగుప్తుడికి భూలోకంలో ఆలయాలు


సాధారణంగా మనకు మనస్సు బాగా లేక పోతే ఏం చేస్తాం.. ఏదో ఒక గుడికి పోయి కాసేపు అలా ప్రశాంతంగా కూర్చుంటాం. అలాగే పండుగలు వచ్చిన గుడికి వెళ్లి మన కష్టసుఖాలను దేవుడికి చెబుతూ ఉంటాం. ఏ దేవాలయానికి వెళ్లిన కూడా మనకు కావాల్సిన,తెలిసిన అందరూ దేవుళ్లు దర్శనమిస్తారు. కానీ ఏ గుడిలో కూడా కనిపించని ఓ దేవునికి ప్రత్యేకంగా దేవాలయాలు నిర్మించబడి ఉన్నాయి. ఈ ఆలయాల గురించి చాలా మందికి తెలియక పోవచ్చు. అదేదో కాదండీ..చిత్రగుప్త ఆలయం. ఈ పేరు వినగానే మనకు టక్కున యమలీల, యమగోల, యమదొంగ ఇలా సినిమాలే గుర్తు వస్తాయి. ఏ సినిమాలోనైనా ఆయన పాత్ర అందరిని ఆకట్టుకునేలా ఉంటుంది. అయితే ఈయనకి కూడా ఆలయాలున్నాయని మీకు తెలుసా..? .. తెలియకపోతే తెలుసుకుందాం రండీ.. మనుషులు తెల్లవారి లేచిన దగ్గరి నుంచి పడుకునే వరకు పాపాలు చేస్తుంటాడు. ఈ పాపాలు ఎవరూ చూడరు అనుకుంటారు. కానీ ఇదంతా భ్రమ , మనలోనే ఓ ప్రాణి దాగి ఉందని ఎవరూ విశ్వసించడం లేదు.


ఆ ప్రాణిని సృష్టించిన సృష్టికర్త ఎవరో కాదు బ్రహ్మ. ఆ ప్రాణి పేరే చిత్రగుప్త అని గరుడ పురాణం చెబుతుంది. 'చిత్రం అంటే అద్భుతం, గుప్త అంటే రహస్యం' కనుక అతన్ని చిత్రగుప్తుడు అని పిలుస్తారు. ఈయన మనం చేసే ప్రతి పాపపు పనికీ లెక్క కట్టి చిట్టా తయారు చేస్తాడు.

యమధర్మరాజు ఆస్థానంలో చిట్టాలు రాసే చిత్రగుప్తుడికి భూలోకంలో అక్కడక్కడా దేవాలయాలు ఉన్నాయి. కానీ వీటిని వేళ్ల మీద లెక్కించొచ్చు. ముఖ్యంగా ఆసియా ఖండంలో చిత్రగుప్తుడి భక్తులు ఎక్కువగా ఉన్నారు. రాముడు సైతం చిత్రగుప్తుడిని కొలిచినట్లు పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయి. అందుకే రాముడు రాజ్యమేలిన అయోధ్యలో చిత్రగుప్తుడి దేవాలయం ఉంది. స్వయంగా రాముడే ఇక్కడ పూజలు చేసినట్టు నమ్ముతారు. దీన్ని ధర్మ హరి చిత్రగుప్త దేవాలయం అని అంటారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఈ దేవాలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో చిత్రగుప్త దేవాలయాలు ఉన్నాయి. జబల్ పూర్ లోని పూటాతాల్, షిప్రా నదీ తీరంలోని రామ్‌ఘాట్‌లో, ఉజ్జయినిలో రెండు దేవాలయాలు ఉన్నాయి. అవి దాదాపు రెండు శతాబ్దాలు దాటినవి అయి ఉంటాయి. అంటే ఒక్క మధ్య ప్రదేశ్‌లో నాలుగు చిత్ర గుప్త దేవాలయాలు ఉన్నాయి. రాజస్థాన్ అల్వార్‌లో మూడు శతాబ్దాల చిత్రగుప్త దేవాలయం ఉంది. అదే రాష్ట్రం ఉదయపూర్‌లో మరో చిత్రగుప్త దేవాలయం ఉంది.

ఇక..తెలుగు రాష్ట్రాల్లోనూ చిత్రగుప్తుడికి దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్ పాతబస్తీ కందికల్ గేట్ ప్రాంతంలో ఈ ఆయాన్ని చూడొచ్చు. కానీ స్థానికులు చాలా మందికి ఇక్కడ చిత్రగుప్త దేవాలయం ఉందన్న విషయం తెలియదు. చిత్రగుప్తుడి గుడి గంట మోగే శబ్దం వినిపించడం కన్నా, వారికి చావు డప్పు, బంధువుల శోకాలు వినిపిస్తుంటాయి. దేవాలయం ముందు నుంచి తరచుగా పీనుగులను మోసుకెళ్లే పాడెలు కనిపిస్తుంటాయి. ఎందుకంటే దేవాలయానికి కూత వేటు దూరంలోనే నల్లవాగు స్మశాన వాటిక ఉండటంతో ఈ మార్గం గుండానే అనేక శవయాత్రలు వెళ్లాల్సి వస్తోంది. దేవాలయ పరిసరాల్లో సాంబ్రాణి పొగ వాసనకు బదులుగా శవం కాలుతున్న వాసనలే విపరీతం. పాతబస్తీలో ఇదే అతిపెద్ద స్మశానవాటిక అని చెప్పొచ్చు.

అయితే.. చిత్రగుప్తుడికి సాధారణ రోజులతో పోలిస్తే దీపావళి రెండవ రోజు ఘనంగా ఉత్సవం జరుపుతారంటా. ఎందుకంటే ఆ రోజు యమద్వితీయ ఉంటుందని, ఆరోజు చిత్రగుప్తుడి పుట్టిన రోజు నిర్వహించే ఆచారం కొనసాగుతుంది. చావుని జయించటానికే కాదు .. ఆరోగ్యం, సంతానం, చదువు, పెళ్లి వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం భక్తులు ఆయన్ని దర్శిస్తుంటారు. గుప్తునికి బుధవారం అంటే మహా ఇష్టమట. అందుకే బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి. కేతు గ్రహ దోష నివారణకు పూజలు జరుగుతుంటాయి. ఈ దేవాలయానికి భక్తులు సంఖ్య కూడా అంతంత మాత్రమే. ఎక్కువ మంది తెలియకనా..? తెలిసి కూడా వెళ్లడంలేదా..? అనేది క్లారిటీ లేదు. ఎందుకంటే మనలోనే ఉండి మన మంచి,చెడులను లెక్కించేవారిని పూజించడంలో చప్పేమీ లేదు కదా. ఇంతటి విశిష్టమైన దేవాలయాలని ఇంకా అభివృద్ధి చేసి, గుర్తింపుని తీసుకొస్తే బాగుంటుందని పులువురు కోరుతున్నారు.





## ఆయుష్షును పెంచే అలవాట్లు ఇవే ..!

ఎక్కువ కాలం పాటు ఆరోగ్యంగా బతకాలని చాలా మందికి ఉంటుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి వ్యాధులు లేకుండా దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా జీవించడమెలా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. అయితే ఇందుకు ప్రత్యేక ప్రణాళికలు ఏవీ పాటించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. సింపుల్, ప్రాక్టికల్ టిప్స్‌ని పాటిస్తే జీవితంలో పెను మార్పులు వస్తాయని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ 5 రకాల అలవాట్లు ఆరోగ్యకరమైన, సుదీర్ఘమైన జీవితాన్ని ప్రసాదిస్తాయని చెబుతున్నారు. మరి అవి ఏంటో తెలుసుకుందాం. ఎక్కువసేపు కదలకుండా ఒకే దగ్గర కూర్చోవడం, మోడర్న్ లైఫ్‌స్టైల్‌లో ఎక్కువగా స్క్రీన్ ముందు కూర్చొని పనిచేయడం లేదా గంటల తరబడి ఓటీటీలు చూడటం కామన్‌గా మారిపోయింది. దీంతో ఈ జీవనశైలి ఇలాగే కొనసాగితే డయాబెటిస్, గుండె వ్యాధుల వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు మరణం ముందుగానే సంభవించే ప్రమాదం ఉంది. కాబట్టి రోజులో ఎక్కువగా అటూ, ఇటూ కదులుతూ ఉండండి. స్వల్ప దూరం పాటు నడక, వ్యాయామంతో పాటు ఇంటి పని చేయండి.

జీవనశైలిలో మార్పుల కారణంగా చాలామంది బరువు పెరగడం, ఊబకాయం బారిన పడుతున్నారు. ఇవి గుండె వ్యాధులతో పాటు కీళ్ల నొప్పులు, డయాబెటిస్ వంటి సమస్యలకు దారితీసి జీవిత కాలాన్ని తగ్గిస్తున్నాయి. అందుకే హెల్తీ వెయిట్‌ని మెయింటేన్ చేస్తే జీవిత కాలం పెరుగుతుంద అధ్యయనాలు చెబుతున్నాయి. బరువును పెంచే డైట్లకు బదులు వెయిట్ లాస్‌కు తోడ్పడే డైట్‌ని ఫాలో అవ్వాలి. డైట్‌ని బ్యాలెన్స్ చేస్తూనే క్రమం తప్పకుండా తేలికపాటి వ్యాయామం చేస్తే బాడీ యాక్టివ్‌గా ఉండటంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును నివారిస్తుంది. జిమ్‌కి వెళ్లి బరువులు ఎత్తాల్సిన అవసరం లేకుండా చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లతో జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు. బ్రిస్క్ వాకింగ్, డ్యాన్సింగ్, యోగా వంటి మోడరేట్ ఫిజికల్ యాక్టివిటీలతో ప్రాణాంతక వ్యాధుల బారి పడకుండా ఉండొచ్చు. వారానికి కనీసం 150 నిమిషాల పాటు మోడరేట్ ఎక్సర్‌సైజ్ చేస్తే ఎనర్జీ, మూడ్ బూస్ట్ అవడంతో పాటు ఆయుష్షు పెరుగుతుంది. మీ బాడీని బట్టి డైట్‌ని ప్లాన్ చేసుకోండి. పోషకాలతో నిండిన ఫ్రూట్స్, వెజిటేబుల్స్, లీన్ ప్రొటీన్, హెల్తీ ఫ్యాట్ ఫుడ్స్‌ని డైట్‌లో చేర్చుకోవాలి. ఆలివ్ ఆయిల్, నట్స్, తాజా ఆహారం ఆయుష్షును పెంచగలవు. అయితే అన్ని రకాల ఫుడ్స్ శరీరానికి పడకపోవచ్చు. కాబట్టి శరీరానికి తగిన పుష్టికరమైన ఆహారాన్ని ఎంచుకోవడం కీలకం. రెగ్యులర్‌గా హెల్తీ డైట్‌ని పాటిస్తే జీవనకాలం పెరుగుతుంది. అలానే ప్రతినెల ఓ కొత్త హెల్తీ హ్యాబిట్‌ను నేర్చుకోవడం ద్వారా జీవిత కాలం పెరుగుతుంది. నీరు ఎక్కువగా తాగడం, తీపి తినడం తగ్గించడం, స్లీప్ రొటీన్‌ని ఇంప్రూవ్ చేసుకోవడం వంటి అలవాట్లు చేసుకోవాలి.

Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.